BHAVAVEENA Spl. Issue
Vol. 19, Issue. 10, October 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలుగు సాహిత్యంలో దళితవాదం - చారిత్రక నేపథ్యం

- డా॥. యస్.సి. సంజీవ రెడ్డి, తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల - జమ్మలమడుగు, కడప జిల్లా,

**సారాంశము :**

భారతీయ సమాజంలో వేల సంవత్సరాలుగా వర్ణవ్యవస్థ అమలులో ఉంది. కాలక్రమములో వర్ణవ్యవస్థ కుల వ్యవస్థగా పరిణామం చెందింది. ఈ వ్యవస్థ శ్రమ విభజన కోసం పుట్టిందని, మానవ స్వభావాన్ని అనుసరించి పుట్టిందని అనేక వాదాలున్నాయి. "చాతుర్వర్ణ్యం మయాసృష్టం - గుణ ఖర్మ విభాగశహః" అని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పాడు. అంటే ఒక వ్యక్తి చేసే పనిని బట్టి లేదా అతని స్వభావాన్ని బట్టి నాలుగు వర్ణాలవ్యవస్థ నా చేత సృష్టింపబడింది అని అర్థం. ఈ నాలుగు వర్ణాలలో దళితులు లేరు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు నాలుగు వర్ణాలవాళ్లు, మనుస్మృతి బ్రహ్మదేవుని శిరస్సులో నుండి బ్రాహ్మణులు, చేతుల్లో నుండి క్షత్రీయులు, తొడల్లో నుండి వైశ్యులు, పాదాలలో నుండి శూద్రులు పుట్టారని చెబుతూ ఈ నాలుగు వర్ణాల వారికి ధర్మాలను కూడా నిర్ణయించినారు. ఈ ధర్మాలలో సమానత్వం లేదు. ఒకే నేరానికి వర్ణాన్ని బట్టి శిక్షను నిర్ణయించింది మనుస్మృతి. ఈ వాళ మనం దళితులు అంటున్న వాళ్లు వెనుకటి రోజులలో పంచములు అని పిలువబడేవారు. అంటే అయిదవ వర్ణం వారు అని అర్థం. మనస్మృతి చండాలురు అనే ఒక శాఖను గుర్తించి, అందులో బ్రహ్మణ స్త్రీకి శూద్ర పురుషునకు వర్ణ సాంకర్యం ద్వారా కల్గిన సంతానమే చండాలురు అని చెప్పబడింది. ఈ చండాలురు వర్ణధర్మాలను అతిక్రమించి పుట్టినవారు కనుక శిక్షను అనుభవించాలి. గ్రామానికి దూరంగా నివశించడం, మొలకు పరక, నోటికి ముంత కట్టుకొని తలకు ఎర్రని రుమాలు చుట్టుకొని గంట గణ గణ వాయిస్తూ గ్రామంలో నడచి పోవాలి. అగ్రవర్ణాల వారు దయతలచి పెట్టిన ఆహారాన్ని, చచ్చిపోయిన పశువుల్నివారు తినాలి. ఈ చండాలురే కాలక్రమంలో పంచములుగా, అస్పృశ్యులుగా, మాల, మాదిగలుగా పిలువబుడుతూ, మహాత్మా పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి వారి చేత దళితులని మహాత్మాగాంధీ చేత హరిజనులని పిలువబడినవారు.

**శ్రమ విభజన - కుల విభజన :**

కుల వ్యవస్థ పైకి చూడటానికి శ్రమ విభజనగా కనబడినా డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారు అన్నట్లు అదిశ్రమ విభజన కాదు. శ్రామిక విభజన కూడా ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని ఈ విభజన భారతదేశ ప్రజలను విభజించి, వాళ్ల మధ్య ఆర్థిక, సాంఘీక, అసమానతలను సృష్టించింది. అంతేకాక ఆర్థిక, సాంఘీక, అణచివేతకు దోపిడీకి కూడా కారణం అయింది.

దళిత సమస్యను సంస్కరించడానికి లేదా నిర్మూలించడానికి చరిత్రలో అనేక ప్రయత్నాలు జరిగినాయి. వీరశైవ మతం శివునికి భక్తులు కావడానికి కులం అడ్డుకాదు అని చెప్పింది. బౌద్ధం వర్ణ వ్యవస్థను నిరాకరించింది. బ్రహ్మనాయుడు చాప కూడు ఏర్పాటు చేసి కుల నిర్మూలకు దోహదం చేశాడు. తాళ్ళపాక అన్నమయ్య అంటరాని తనాన్ని వ్యతిరేకించినారు. శ్రీకృష్ణ దేవరాయలు "ఆముక్త మాల్యద"లో మాల దాసరిని గొప్ప వైష్ణవ భక్తునిగా చిత్రీకరించినారు. 17వ శతాబ్ధంలో వేమన అస్పృస్యతను చాలా తీవ్రంగా వ్యతరేకించినాడు. "మాల వానినేల మరి మరీ - నిందింప ...... మాలను మాలయను వాడే పెనుమాల" అని అన్నాడు. పోతులూరి వీరబ్రహ్మం, యాగంటి లక్ష్మయ్య లాంటి తాత్త్విక కవులు కుల తత్వాన్ని, కుల వ్యవస్థను తీవ్రంగా ప్రతిఘటించారు. సంఘ సంస్కరణోద్యమంలోనూ, జాతీయోద్యమంలోనూ అస్పృశ్యతా నిర్మూలన ఒక ప్రధానమైన అంశం అయింది. గురజాడ అప్పారావు 1910వ సంవత్సరంలో,



Scanned with OKEN Scanner

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 10, October 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"మంచి చెడ్డలు మనుజులందున
ఎంచి చూడగ రెండె కులములు
మంచి యన్నది మాల అయితే
మాలనే యగుదున్" అని అస్పృశ్యతను వ్యతిరేకించి నాడు. అంతకు ముందే రచయిత పేరు తెలియని మాల వాండ్రు పాట ఒకటి కనిపిస్తూ వుంది. 1911 ప్రాంతంలో వేంకట పార్వతీశ్వర కవులు మాతృ మందిరము అనే నవలలో దళితుల సమస్యలు చిత్రించారు. వేలూరి శివరామ శాస్త్రి "ఓబయ్య" నవలలో ఓబయ్య దళితుడు జాతీయోద్యమంలో పాల్గొంటాడు. 1922లో ఉన్నవ లక్ష్మీ నారాయణ "మాలపల్లి" నవలను వ్రాశాడు. దళిత కుటుంబం ప్రధాన వస్తువుగా చేసి ఒక నవల వ్రాయడం భారతీయ సాహిత్యంలోనే అప్పటికి అరుదు. దళితులలో వున్న ఆధ్యాత్మిక చింతనకు, మానవీయతకు, సహనానికి "రామదాసు" ఆయన కొడుకు ప్రతినిధులైతే, ఆ దళితులలో వున్న తిరుగుబాటు తనానికి వెంకటదాసు ప్రతినిధి. "మాలపల్లి" నవలలో దళితులు వెనుకబాటు తనానికి వాళ్ళు నిరంతరం అవమానాలు ఎదుర్కొంటూ వుండడానికి కారణాలు - పరిష్కారాలు చర్చింపబడ్డాయి. 1925 ప్రాంతంలో శ్రీ పాద సుబ్రమణ్యం శాస్త్రి, పుల్లమురాజు "సాగర సంగం" వంటి కథల్లో దళితులలో వున్న అంతర్గత వైరుధ్యాలను ఎత్తిచూపారు. ఆ ప్రాంతంలోనే గరిమెళ్ళ సత్యనారాయణ- అనేక 'దళిత గీతాలు' రచించాడు. కుసుమ ధర్మన్న "మాకొద్దీ-నల్లదొర తనము" అనే పాటను, హరిజన శతకాన్ని రచించాడు. మంగిపూడి వెంకటశర్మ అనే కవి 1913 ప్రాంతంలోనే "నిరుద్ధ-భారతము" అనే కావ్యంలో భారతీయ సమాజ చరిత్ర నిర్మాణంలో దళితులు నిర్వహించిన మహోన్నత పాత్రను కీర్తించారు. పౌరానిక వాగ్మయంలో దళితుల స్థానాన్ని ఎత్తి చూపారు.

ఈ నేపద్యంలో 1936లో డా. బి.ఆర్. అంబేద్కర్ కుల-నిర్మూలన అనే గొప్ప పరిశోధనాత్మక వ్యాసాన్ని ప్రచురించారు ఆ వ్యాసం సంప్రదాయ వాదుల్లో కలవరం లేపింది. భారత జాతీయోద్యమం క్విట్ ఇండియా పిలుపుని ఇవ్వబోతుండగా, రెండవ ప్రపంచ యుద్ధం భయంకరంగా సాగుతున్న కాలంలో మహాకవి గుఱ్ఱం జాషువా గబ్బిలం కావ్యాన్ని వ్రాశాడు.

జాషువా సాంఘీకంగా దళితుడు, చిన్నప్పటి నుండి సమాజంలో అవమానాలను అనుభవించాడు. అడుగడుగునా సాంఘిక వివక్ష అతని పసి హృదయాన్ని గాయపరిచింది. "నాకు ఇద్దరు గురువులు ఒకటి పేదరికం, ఇంకొకటి కులమత విభేదం" ఈ రెండూ నాకు సహనాన్ని నేర్పాయే తప్పా ఉద్రేకాన్ని కల్గించలేదు. నా కోపం సంఘం మీద కాదు, సంఘ విధానం మీద మాత్రమే అని చెప్పుకున్నాడు. కుల మతాల కుమ్ములాటను గమనించి హిందూ, క్రైస్తవ మతాలు తనను బహిష్కరించడం, ఈ రెండింటినీ తాను బహిష్కరించడం పర్యవసానంగా.

"కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి
పంజరాన కట్టు వడను నేను
నిఖిల లోకమెట్లు నిర్ణయించిన నాకు
తిరుగులేదు విశ్వనరుడను నేను" అని చాటుకున్నాడు. కుల వ్యవస్థ ఉత్పత్తి రంగంలో పాల్గొని, మానవ జీవితం సుఖంగా సౌఖ్యంగా కలవడానికి కావలసిన వస్తువుల్ని తయారు చేసే వర్గాన్ని సమాజం నీచంగా, హీనంగా చూడడం మీద జాషువా ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆఖరికి తోచిన భావాలను రాయటం మీద కూడా కులరాక్షసి తన ఉక్కు పాదాన్ని మోపడం జాషువాకు తీవ్రమైన ఆవేదన కల్గించింది. అగ్రవర్ణ కవులు ఆయనను సభలలో, సదస్సులలో అవమానిస్తూ, నర్మగర్భంగా జాషువా పంచమ స్వరం వినిపిస్తాడని అనడం, ఆయనకు దక్కే గౌరవాలను గురించి ఎగతాళిగా మాట్లాడడం ఆయన హృదయాన్ని గాయ పరిచాయి. ఒక సారి జాషువా రైలెక్కి వెంకటగిరికి వస్తూ, రైలులో ఒక అగ్రవర్ణ వ్యక్తి తనపట్ల ప్రవర్తించిన తీరును వెంకటగిరి రాజుతో జాషువా ఇలా విన్నవించుకున్నాడు.

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 10, October 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"నా కవితా వధూటి వదనము నెగాదిగ చూసి రూపురే
ఖాక మనీయ వైఖరుల గాంచి భళీ భళీ యన్న వాడె నీ
దే కులమన్న ప్రశ్న వెలయించి చివాలున లేచిపోవుచో
బాకున క్రుమ్మినట్లగున్ పార్థివ చంద్రా, వచింప
సిగ్గయడిన్"

ఇదే జాషువా దళిత వేదన, ఈ వేదనను జాషువా తన కావ్యాలన్నింటిలోనూ సమయం దొరికినప్పుడల్లా వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ విధంగా తెలుగు సాహిత్యంలోకి దళిత వాదం, దళితవాద సాహిత్యం ప్రవేశించినదని చెప్పవచ్చు.

## ఆధార గ్రంథాలు :

1. భగవద్గీత - నాల్గవ అధ్యాయం - 13 శ్లోకం
2. మనుస్మృతి - మనువు
3. ముత్యాలసరాలు - గురజాడ
4. గబ్బిలం - గుర్రం జాషువ

❖❖❖

# SIGNIFICANCE OF HUMAN VALUES A PERSPECTIVE

(COMPENDIUM OF NATIONAL SEMINAR PAPERS)


DEPARTMENT OF HISTORY
GOVERNMENT COLLEGE FOR MEN (A)
KADAPA

Editor

L.N. CHANDRA SEKHAR RAO


Scanned with OKEN Scanner

SIGNIFICANCE OF HUMAN VALUES :A PERSPECTIVE (COMPENDIUM OF NATIONAL SEMINAR PAPERS); Edited by I.L.N. Chandra Sekhar Rao, Head, Dept. of History, Associate Editors: Sri C. Yoganjaneyulu, Sri C.V.Viswanatha Rao, Dr. M. Revathi, Lecturers in English, Sri K.N. Sundareswar Rao, Sri T. Hajarathaih, Lecturers in Telugu.

First Edition : APRIL, 2015

Copies : 500

Price : Rs.600/-

Page Setting & Designing: K. UDAYAKUMAR

For Copies: I.L.N. CHANDRA SEKHAR RAO,
HEAD, DEPT. OF HISTORY,
GOVERNMENT COLLEGE FOR MEN(A),
KADAPA – 516 004,
CELL: 9059075081

*ISBN: 978-81-920542-6-1*

**Disclaimer:**

**The Authors are solely responsible for the contents of the papers compiled in this volume. The Publishers or Editors do not take any responsibility for the same in any manner. Errors if any, are purely unintentional and readers are requested to communicate such errors to the editor to avoid discrepancies.**

**Publication: DIVYA TEJA PUBLICATIONS**
**HYDERABAD**

Scanned with OKEN Scanner

| | | | |
|---|---|---|---|
| 72 | A BRIEF STUDY OF THE SOCIAL EVILS PREVAILING IN THE COLONIAL SOCIETY OF TELUGU COUNTRY | Dr.U.Krishna Mohan[1] & N.V. Vasumathi[2] | 228 |
| 73 | VALUES & CHARACTER EDUCATION | Dr. T. Gangaram | 230 |
| 74 | HUMAN VALUES IN ANCIENT TIMES-ANALYSIS | S.V. Sreenivasulu | 232 |
| 75 | VALUES IN HIGHER EDUCATION | M. Ayyavaru Reddy | 233 |
| 76 | TOWARDS DEVELOPING A VALUE EDUCATION PROGRAMME | S.Ramachandraiah | 235 |
| 77 | CULTURAL TOURISM IN ANDHRA PRADESH | Dr.VanajaUday | 237 |
| 78 | MORAL VALUES :A STUDY OF ATTITUDE OF GRADUATE STUDENTS TOWARDS VALUE EDUCATION IN YSR DISTRICT | Dr. V. Brahmaiah | 240 |
| 79 | HUMAN VALUES IN SOCIAL SCIENCES | V. Nagarathnamma[1] & S. Siva Krishna[2] | 243 |
| | **HINDI** | | |
| 80 | HINDI SAHITYAME MANAVMULYA | J. Krishnavi | 244 |
| | **TELUGU** | | |
| 81 | తిలక్ కవిత్వం-మానవతావాదం | వంకం.భాస్కర్ | 247 |
| 82 | శ్రీశ్రీ కవిత్వం - మానవత | టి.రాజరత్నయ్య | 249 |
| 83 | కాళీపట్నం రామారావు కథలు - మానవత | కె.ఎస్. సుందరేశ్వర రావు | 252 |
| 84 | రావిశాస్త్రి కథలు - మానవత | డా. ఎస్.సి. సంజీవ రెడ్డి | 254 |
| 85 | శ్రీలత కథలలో మానవీయ విలువలు | డా .కోడూరు. స్వతంత్ర బాబు | 255 |
| 86 | "ఆంధ్ర మహాభారతం- ధర్మవ్యాధుని వృత్తాంతం- మానవీయ విలువలు" | డా.సి. చిన్నపోలమ్మ | 258 |
| 87 | మన సాహిత్యం - మానవతానుబంధం | కాటంరెడ్డి రామలింగారెడ్డి | 261 |
| 88 | మానవీయ విలువల మణిహారం మన సాహిత్యం | డా.దండెబోయిన పార్వతీదేవి | 263 |
| 89 | నేటి తెలుగు కథల్లో మానవీయ విలువలు : పరిణామం | డా. వెంకటరామయ్య గంప | 266 |
| 90 | మానవతా విలువలు- [illegible] | డా.తమటం రామచంద్రారెడ్డి[1]<br>చిత్తూరు సుకుమార్ రెడ్డి[2]<br>డా. జి.శ్రీనివాసులు రెడ్డి[3] | 269 |
| 91 | 'చిత్తూరు కథ ' సంకలనం - మానవీయ విలువలు | బి. ఉదయచంద్రుడు | 272 |

84

# రావిశాస్త్రి కథలు - మానవత

డా. ఎస్.సి. సంజీవ రెడ్డి

రావిశాస్త్రిగా ప్రసిద్ధులైన రాచకొండ విశ్వనాథశాస్త్రి (1922-1993) తెలుగు కథను మధ్యతరగతి జీవితచిత్రణ నుండి అట్టడుగు వర్గాల జీవనచిత్రణకు చిందిన గొప్ప కథకుడు. తెలుగు కథారచయితల్లో గురజాడ, చాసోల తర్వాత అంతటి స్థాయిలో అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించాడు. స్వాతంత్ర్యానంతరం తెలుగు కథానికకు జవ జీవాలు తీసుకు రావడంలో రావిశాస్త్రి తనవంతు కృషి చేశాడు. ఆయన కథలు స్వాతంత్ర్యానంతర భారతీయ ఆర్థిక, రాజకీయ పరిణామాలలో ప్రభావితమైన సామాజికజీవితానికిప్రతిబింబాలు,మానవీయతకు మచ్చుతునకలు.

వ్యక్తిని సమాజం నుండి దాదాపుగా దూరంచేసి పరిశీలించే విధానం నుంచి, సమాజంలోని వ్యక్తిని పరిశీలించే విధానం వైపుగా తెలుగు కథను నడిపించిన ప్రతిభావంతుడు రావిశాస్త్రి. తన కథల్లో, నాటి సమాజంలో వ్యర్థమైపోతున్న మానవీయ విలువలను ప్రస్తావించాడు సామాన్యులు దోపిడీకి గురవుతున్న వైనాన్ని చిత్రించాడు. ఆయన రాసిన 'సారాకథల'లో సమాజంలోని ఆర్థిక వ్యత్యాసాల కారణంగా పోలీసువ్యవస్థ, న్యాయవ్యవస్థ మధ్య నలిగిపోయిన పాత్రలు ఎక్కువగా కనిపిస్తాయి. సమాజ పరిస్థితుల మధ్య నలిగిపోయే ప్రజల యథార్థ జీవిత వ్యథార్థగాథలను చిక్కని అల్లికతో, పదునైన మాటలతో అనుభూతిలోకి తెస్తాడు రచయిత.

న్యాయం అనేకథ నేటి ఆధునిక సమాజంలో మానవీయ విలువలు ఎలా నశించిపోయాయో నిరూపిస్తుంది.'మాయ' అనే కథ ముత్యాలమ్మ అనే యువతి తానుచేయని నేరానికి ఎలాబలై పోయిందీ, పాఠకుల కళ్ళకు కడుతుంది 'న్యాయం' కథలో గేలం సారాతో పట్టుబడినట్లుగా కోర్టుముందు ప్రవేశపెట్టబడిన వేశ్యా స్త్రీ. 'మాయ' కథలో ముత్యాలమ్మ - పేదజనాలకు ప్రతినిధులు. 'న్యాయం'కథలోపట్టుబడిన వేశ్యా స్త్రీని కేసుఒప్పుకోవలసిందిగా పోలీసులు నానారకాలుగా ఒత్తిడి చేస్తారు. ఆమె కేసు ఒప్పేసుకుంటాను గానీ, తాను ఏనేరమూ చేయలేదంటుంది. అదివిని మేజిస్ట్రేటుకు పిచ్చెక్కిపోతుంది. కోర్టులో హెడ్డు చివరి సారిగా ఆమెను గురించి "దిక్కుమాలిన ముండల్ని ఎవరు నేరదీస్తారు బాబూ? మరింక పోషించుకోండికి ఈ పిన్న నేరానికి వచ్చే మాకరు వీళ్ళు. అది వాళ్ళ బ్రతుకు. పెంచుకుంటున్నారే వాళ్ళ ఆ బతుకు బతకాలి కదా బాబూ!" అంటాడు. అదివిన్న ఆ ముత్యాలు మనసువిరిగింది, ఆమె హృదయాంతరాలలోని బాధను మేజిస్ట్రేటు ముందు ఇలా వెళ్ళగక్కుతుంది - "బాబూ! నాకొక్క బ్రతుకు. నన్ను చంపేయండి. ఈ నీచం బతుకు నే బతకలేను. ఇంత కష్టపడి తెచ్చుకున్న కూడయినా తిండానికి వంటబట్టడం లేదా? అన్నం తింటే వాంతులు, కడుపునొప్పి, తలబాధ. రాత్రంతా నిద్దర్లేదు" అంటూ జడ్జి వైపు పరిగెత్తుత్తుంది. ఈ సన్నివేశాన్ని చదివిన పాఠకునికి మానవీయ విలువలు ఎంత దిగజారిపోయి, పతనమైందీ తెలుస్తుంది.

అదేవిధంగా 'మాయ' అనే కథలో ముత్యాలమ్మ ప్రస్తుత నాగరిక సమాజంలోని 'కోర్టులు, చట్టాలు, పోలీసులు,న్యాయవాదులు' - వారి చుట్టూవున్న 'మాయ' ను కోర్టులో లాయర్‌మూర్తికి విడమరచి చెబుతుంది. ఈ కథలో ముత్యాలమ్మ ఎటువంటి నేరం చేయకపోయినా నేరం చేసిందని, పోలీసులు అరెస్టు చేసి మళ్ళీ, కేసు లేకుండా తేలగొట్టినందుకు డబ్బులుతీసుకుంటారు. ఈ కథలో ముత్యాలమ్మ మూర్తిలాయరు వద్ద విన్నవించుకున్న తనగోడు "పశువులు నోర్లేని సొమ్ములు- అటికి నీతుంది. కాని మనకినేదు.. సదువు లేన్దాన్ని నాకూనేదు; సదువుకున్నోడివివీకూ నేదు. డబ్బుకి సదివిన సదువంతా సువ్వమ్ముతున్నావు.డబ్బుకి పోలీసోళ్ళు నాయ్యేన్నమ్ముతున్నారు. మందుకోసం పెద్దాసుపత్రికి వెళ్తే అక్కడ మందులమ్ముతున్నారు.మంచాలమ్ముతున్నారు. లంజెలు రోడ్లంట, రిద్దా లంట, కార్లంట తిరిగి ఒళ్ళమ్ముకుంటున్నారు. గుళ్ళోకెళ్ళి కొబ్బరికాయసెక్కా కాస్తబ్బా ఇస్తే ఆ దేవుడిదయే అమ్ముతున్నారు. పోట్లోన్న అమ్మకం!అమ్మకం!అమ్మకం! అమ్మకం తప్ప మరేట్నేది లోకంలో. నేను సదవుకోనేదు గానీ, చూసిన సత్తెం మాత్తరం అది. తప్పయితే తప్పని సెప్పు. ఇంటాను" అంటూ వెళ్ళబోసుకుంది. ఈ మాటలు పాఠకుల్లో నేటి సమాజం మానవీయ విలువలకు ఎలా దిగజార్చుకుంటోందో తెలియజేస్తాయి.

*Lecturer in Telugu, Govt. Degree College, Jamalamadugu*

# గబ్బిలం - మానవతావాదం

- డా॥ యస్.సి. సంజీవరెడ్డి
సెల్ నెం. 9290447642

సారాంశం :

గుర్రం జాషువ దళిత సమస్య మీద ప్రత్యేకంగా కావ్యం రాయలేదు. అన్ని కావ్యాలోనూ సమయం చిక్కినప్పుడల్లా దళిత సమస్యను ప్రస్తావించి, దాని పట్ల తన బాధను వ్యక్తం చేస్తూ వచ్చాడు. అయితే 1932లో వ్రాసిన "అనాథ" అనే కావ్యంలో అనాథ స్త్రీ దళిత స్త్రీయే "ఎవడారగించు నమృత భోజనమ్ము నాలకించు నో ఈ లేమ గంజిబువ్వ" అంటూ ఒక దళిత స్త్రీ శ్రమ దోపిడీని ప్రశ్నించాడు. ఆ తర్వాత దళిత సమస్యలను విస్తారంగా చిత్రించిన కావ్యం గబ్బిలం. ఈ కావ్యలంలో గబ్బిలం దళితుని సందేశాన్ని తీసుకొని పోయేపక్షియే కాదు, దళితునికి ప్రతీక కూడా గబ్బిలం అగ్ర వర్ణాల ఇండళ్లోకి రావడాన్ని అశుభంగా భావించేవారు. దీన్ని ఆధారంగా చేసుకొని గబ్బిలం కావ్యంతో జాషువ అస్పృశ్యత చుట్టూ వున్న అనేక అంశాలను ప్రస్తావించి విమర్శించాడు. అయినప్పటికీ ప్రపంచ సామాజిక వేదిక ముందు భారతదేశం తలవంచుకొని నిలబడేటట్లు చేసిన దళితసమస్య స్వరూపస్వభావాలను వాస్తవికంగా, ఆవిష్కరించడంలో జాషువా సఫలమయ్యారు. ఇదీ ఆయన స్వీయ అనుభవాలతో కలిసిపోయిన దళితజాతి ఆవేదనకు ప్రతిబింబం.

## దళిత వేదన

గబ్బిలం కావ్యాలలో గబ్బిలంతో సందేశం పంపించిన వ్యక్తి ఒక అరుంధతీ తనయుడు అతను తంజావూరులో వున్నాడు. ఒక చిన్నపూరి గుడిసె. ఆ దళితున్ని జాషువా అత్యద్భుతంగా మన కళ్ళముందు మూర్తికట్టించాడు. చిక్కిన కాసుచేతనే తనివి చెందేఅమాయకుడు అతడు. 'క్షుదానల దగ్ధ మూర్తి'. అయినప్పటికి ఛుక్కిడు బువ్వదొరికితే అన్ని కష్టాలను మరచిపోతాడు. నాలుగు దిక్కులున్న లోకంలో అతనికి మాత్రం దిక్కులేదు. అతడు భారతమాతకు కడగొట్టు బిడ్డ అతడు పరమ

గర్భదరిద్రుడు, అయినా నీతిమంతుడు. అతని కులాన్ని కబళించి దేశ
సిప్పిచేస్తూవున్నా అతడు అగ్రవర్ణాల వాళ్ల పాదాలుకందిపోకుండా చెప్పులు కు
జీవనం చేస్తూ వున్నాడు. అతని సేవకు భారతావని ఋణపడి వుంది.

"వాని తెక్కల కష్టంబు లేనివాడు
సస్యరమ పండిపులకింప సంశయించు
వాడు చెమట లోడ్చి ప్రపంచమునకు
భోజనము పెట్టు వానికి భుక్తి లేదు". ఈ విధంగా అరుంధతీ తనయు

స్థితి గతులను మన కళ్ల ముందుంచి జాషువా భారతీయ సమాజంలో శ్రామిక సాంఘిక వివక్షతను, ఆర్థిక పీడనకు గురి కావడాన్ని ఎత్తిచూపాడు. ఇంతఘోర ఆచారం అమలులో వున్న భారతదేశంలో పాముకు పాలు పోయడం, చీమ పంచదార పంచడం వంటి ఆచారాలను జాషువా ఎగతాళి చేశాడు. వా ఉద్ధరించు భగవంతుడే లేడు మనుజుడెట్లు కనికరించు అని భారతీయ సమాజం అమాను షత్వాన్ని జాషువా పాఠకుల ముందు వుంచాడు. అరుంధతీ తనయు తరతరాలుగాతన జాతి అనుభవిస్తున్న అవమానాలకు, అణచి వేతలకు స కట్టడం కోసం అతను అవివాహితునిగానే మిగిలిపోయినట్లు చెప్పి జాషువా ద సమస్య మీద తిరుగుబాటు బావుటను ఎగురవేశాడు. మనుషులకు తిండిపెట్టక విగ్రహాలకు పెళ్ళిళ్ళు చేసే దురాచారాలను జాషువా ఒక పద్యంతో విమర్శించాడు.

"ప్రతిమల పెళ్ళి చేయుటకు వందలు, వేలు వ్యయించు గాని దుః
ఖిత మతులైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలన్
మెతకు మెదల్పదే భరతమేధి, ముప్పది మూడుకోట్లదే
వత లెగబడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులారునే".

ఆర్థిక సాంఘిక అసమానతల్ని కొనసాగించడానికి ప్రాచీన సమా కనిపెట్టిన సూత్రం ఖర్మ సిద్ధాంతం. జాషువా ఖర్మ సిద్ధాంతాన్ని దళితులు దే ప్రశ్నించకుండా వుండటానికి అగ్రవర్ణాల వాళ్ళు ఖర్మ సిద్ధాంతాన్ని సృష్టించా అభిప్రాయపడ్డాడు. ఖర్మ సిద్ధాంతంతో నా నోరు కట్టివేసి స్వార్థపరులు నా అనుభవిస్తున్నారు. ఖర్మ సిద్ధాంతం అంటే ఏమిటో దానికి నా మీద ఈ

ఏమిటో ఈశ్వరుణ్ని అడిగి తెలుసుకొని రమ్మని అరుంధతీ తనయుడు గబ్బిలంతో మొర పెట్టుకుంటాడు. ఆ పద్యంలో దళితుడు శాశ్వతంగా మోసపోవటానికి ప్రాచీన సమాజం సైద్ధాంతిక సిద్ధాంతం మీద జాషువా పడిన వేదన అర్థం అవుతుంది. అరుంధతీ తనయుడు తనది ఒక కన్నీటి కథ అని దానిని వర్ణించటానికి కొంత ఆర్ద్ర హృదయం కావాలని పేర్కొన్నాడు. ఈ కన్నీటి కథ జాషువాదే. జాషువాదే కాదు. మొత్తం దళిత జాతిదే. గబ్బిలం కైలాస పర్వతానికి వెళ్ళేటప్పుడు ఎక్కడైనా సుడిగాలి వస్తే ధర్మ సత్రాలతో నిల్వవచ్చు అని చెప్తూ, "పిడుగులు పడ్డన్ ప్రవేశ యోగ్యతలు పాపిన్ నాకు లేవచ్చుటన్" అని అంటాడు. అంటే పశు పక్ష్యాదులకున్నంత సౌకర్యం కూడా మనుషులైన దళితులకు లేకపోవడం ఇక్కడ జాషువాను బాధించిన అంశం. అందుకే అరుంధతీ తనయుడు అంటాడు "నీవు నావలె కట్టు బానిసవు కావు" అని. ఒక జన సమూహంలో ఒక మనిషి మరొక మనిషికి, ఒక కులం తక్కిన కులాలకు నిష్కారణంగా బానిసకావడం మీద జాషువా ఆవేదన వ్యక్తంచేసినాడు. మొదటి భాగంలో దళితుల ఆర్థిక, సాంఘిక దైన్యస్థితిని వర్ణించిన జాషువా. రెండవ భాగంలో గాంధీ నాయకత్వంలో నడుస్తున్న జాతీయోద్యమం ద్వారా దళితుల స్థితి గతులు బాగుపడతాయని ఆశించాడు.

"నిమ్న జాతుల కన్నీటి నీరంధంబు
పిడుగులై దేశమును కాల్చివేయుననుచు
రాట్నమును దుడ్డు కఱ్ఱ తరాన పూని
దశలతో తెంచె గుజరాతు ముసలిశెట్టి" అని గాంధీ రాజకీయాల్లోకి

రావడంతో దళిత సమస్య పరిష్కారమవుతుందని జాషువా నమ్మినాడు. గాంధీరాకతో సీమ గడ్డకు కన్నులు చమ్మగిల్లాయని ముతకబట్టకు మర్యాద పుటకరించిందని (కలిగిందని) చెబుతూ, ఆ గాంధీ వల్లనే గ్రామాలకు వెలుపల వున్న మాల, మాదిగలు కూడా నరులే అనిదేశంబు గుర్తు పట్టినట్లుగా, జాషువా అభిప్రాయపడ్డాడు. గాంధీజి నాయకత్వంలో నడుస్తున్న స్వాతంత్ర్య ఉద్యమంలోకి దళితులను కూడా ఆహ్వానించాడు జాషువా.

"వెలుపు వలదు నీకు హరిజన సోదరా
స్వీయ రాజ్య రథంబు వెడలి వచ్చె



Scanned with OKEN Scanner

లాగిసొమ్ము నీకు భాగంబు గలదనుచు

పాడుచుండె రత్న భరత మాతా" అని రాజకీయ ఉద్యమం ద్వారా దళితులు పోగొట్టుకున్న దాన్ని తిరిగి సంపాదిస్తానని జాషువా దళితులకు నమ్మకాన్ని కల్గించే ప్రయత్నం చేశాడు. మనుషులలో కొందర్ని అంటరాని వాళ్ళుగా చూస్తూ పశువుల్ని పూజించే భారతీయుల మనస్తత్వంలోని రహస్యాన్ని గురించి శివునితో ప్రస్తావించావా అని గబ్బిలంతో అడుగుతాడు అరుంధతీ తనయుడు. అంతే కాదు శివుడు తన ప్రశ్నను విని నిన్ను జాతులకు ఇది ప్రశ్నింపరాని వేద రహస్యమని కోపగించుకున్నాడా అని కూడా అడిగాడు. ఈ ప్రశ్నలు నేరుగా జాషువా అగ్రవర్ణ భారతీయ సమాజానికి వేసినవే.

గబ్బిలంతో అరుంధతీ తనయుడు పంపిన సందేశం ఫలించకపోతే రాట్నంతో స్వరాజ్యం వచ్చి దేశం వెలిగి పోతోందన్నమాట. కృతక ప్రచారం అన్నాడు అరుంధతీ తనయుడు. ఇందులో డా.బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లు రాజకీయ విప్లవం కన్నా ముందే సాంఘీక విప్లవం రావాలి అనే హెచ్చరిక వినిపిస్తూ వున్నది. తన సందేశాన్ని శివునికి వినిపించి వచ్చినందుకు అరుంధతీ తనయుడు స్వతంత్ర్యం వచ్చిన తర్వాత తన జెండా మీద గబ్బిలం గుర్తు లిఖిస్తానని అనడం దళిత ఉద్యమం పట్ల జాషువాకు గల అపారమైన విశ్వాసం తెలుస్తున్నది. జాతీయనాయకుల్ని అందర్ని కీర్తిస్తూ జాషువా కల అంబేద్కర్ నా సహోదరుడు అనే పద్యంతో అంబేద్కర్‌ను కూడా కీర్తించాడు. జాతీయోద్యమాన్ని ఆహ్వానిస్తూనే, ఆ ఉద్యమం నాలుగు వర్ణాలవాళ్ళని ఎలా ప్రభావితం చేస్తూ వుందో చెబుతూనే, **"స్వాతంత్ర్యంబను స్వర్గ సౌఖ్యమున మా భాగంబు మాకిత్తురో ఖాథా లేదని త్రోసి పుచ్చెదరో వక్రానింపవే చెల్లెలా"** అని అడగటంలో స్వాతంత్ర్య ఉద్యమ ఫలితాల పంపిణీలో దళితులకు ఏమైనా అన్యాయం జరుగుతుందా అని జాషువా ఆవేదన వ్యక్తం చేసినట్లు భావించవచ్చు. ఈ వర్ణ వ్యవస్థ మానవ సృష్టి కాదని దీనిని భగవంతుడే సృష్టించాడని ప్రచారం జరిగే సిద్ధాంతాన్ని జాషువా ఒక దళిత కవిగా వ్యతిరేకించినాడు. అసమ సమాజాన్ని సృష్టించిన భగవంతుడు నిజంగా ఒకడు వుంటే అతడు అక్కరలేదని జాషువా ప్రతిఘటించాడు.

"ధర్మ సంస్థాప నార్థంబు ధరణి మీద
అవతరించెనెనె అబ్జభౌముని తండ్రి

మునుపు జన్మించి నెత్తికెత్తినది లేదు
నేడు జన్మింపకున్నా ముగ్గినది లేదు".

జాషువా అగ్ర వర్ణాల వారి ద్వారా దళితులు పడిన ఆర్థిక, సాంఘిక అవమానాలను, బాధలను, నిరశిస్తూ అందుకుమూలమైన ఖర్మాదైవ సిద్ధాంతాలను వ్యతిరేకించాడు. అంతేకాదు అగ్ర వర్ణల సృష్టి అయిన అస్పృశ్యత దళితుల్లో కూడా ఎలా ప్రవేశించిందో చెప్పటానికి ఆయన వెనుకాడలేదు.

"కలదమ్మా త్రవన మంటరాని తన మా కర్ణింపు మిండియా
పాలమందున్ గల మాల మాదిగలకున్ భూతేశ్వరుదేకాదు కృ
ష్ణులు కృష్ణున్ నెరశించు దైవమగు క్రీస్తులు వస్తుగా పుట్టినన్
కలుపన్ నేరరు రెండు జాతులన్ ఒక్కానింప సిగ్గయిడిన్"

ఇది జాషువా దళితవేదనలోని నిజాయితీకి నిదర్శనం పర విమర్శే కాకుండా, ఆత్మ విమర్శకూడా వుండటం ఒక ఆరోగ్యకరమైన లక్షణం. జాషువాలో ఆ లక్షణం వుంది. అయితే కుల వివక్ష పట్ల జాషువా వేదన పడ్డాడు. గాంధీజీ నాయకత్వంలో వచ్చే స్వాతంత్ర్యం వల్లా ఆ వివక్షత పోతుందని ఆశించాడు. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో తమకు దక్కవలసిన వాటా దక్కుతుందని ఆశించాడు. "కుల నిర్మూలన" కావ్యంలో ఆయన ఎలాంటి నిర్మూలన మార్గాలు – చెప్పలేదు. డా. బి. ఆర్. అంబేద్కర్ కులనిర్మూలన వ్యాసంలో చెప్పిన పరిష్కారాన్ని జాషువా పట్టించుకున్నట్లు లేదు. అయినప్పటికి ప్రపంచ సామాజిక వేదిక ముందు భారతదేశం తలవంచుకొని నిలబడేటట్లు చేసిన దళితసమస్య స్వరూపస్వభావాలను వాస్తవికంగా, ఆవిష్కరించడంలో జాషువా సఫలమయ్యారు. ఇదీ ఆయన స్వీయ అనుభవాలతో కలిసి పోయిన దళితజాతి ఆవేదనకు ప్రతిబింబం.

**ఆధార గ్రంథాలు**


1. గబ్బిలం, సంపుటి 1 మరియు 2 పట్టెం సందీప్

2. జాషువా రచనలు పరిశీలన, హెజ్. జే. హనుమంతప్ప

# VYAASA VAHINI

Edited By **Dr. B.Vijay Kumar**

**M.A., M.Phil., Ph.D.,**

First Edition : July 2022

**© Author**

Copies : **500**

Price : **150**

ISBN : **978-93-5578-778-1**

*Published by :*

Dr. **B.Vijay Kumar,**

RGUKT, Basara, Telugu Dept.,

Basara, Nirmal District, Telangana State.

E-Mail : vijayphd06@gmail.com

*Printed at :*

**Sanjay Graphics,**

Chirala - 523155, Bapatla Dist., A.P., Cell : 9573711454

ఇందులోని వ్యాసాలు, అభిప్రాయాలు వ్యాసకర్తలవి మాత్రమే. సంపాదకునికి వాటితో ఎలాంటి సంబంధము లేదు.



Scanned with OKEN Scanner

# విషయ సూచిక


1. అరణ్యపర్వం - ఆధ్యాత్మిక ధర్మం 9
2. ఏకవీర నవల - మనస్తత్వ విశ్లేషణ 15
3. ఒగ్గుకథలో యతి ప్రాసల లయాత్మకత 28
4. కారణజన్ముడు సి.పి. బ్రౌన్ 38
5. కాళికాంబా సప్తశతిలో మనస్సు - ఒక పరిశీలన 45
6. కేతవరపు రామకోటిశాస్త్రి జీవితం - సాహితీ పరిచయం 52
7. గబ్బిలం - మానవతావాదం 59
8. గరిపెల్లి అశోక్ కథలు - స్వచ్ఛ సర్వేక్షణ పాఠాలు 64
9. చెంచుల మౌఖిక భక్తిగేయాలు - సామాజిక నేపథ్యం 69
10. తెలుగు కవయిత్రుల కవిత్వంలో గాంధీమూర్తి 75
11. తెలుగు సాహిత్యంలో పత్రికల సేవలు 82
12. దక్షిణాంధ్ర యుగంలో బ్రాహ్మణ ప్రభావం 86
13. దానయ్య దళిత జానపద అనువర్తిత గేయాలు - సామాజిక అంశాలు 93
14. నవలా సాహిత్యంలో - జాతీయోద్యమాన్ని చిత్రీకరించిన నవలలు 102
15. పాఠ్య పుస్తకాల్లో పి.వి.పరిమళం 108
16. పీడిత ప్రజావాణికి మైక్ దాశరథి కృష్ణమాచార్యులు 117
17. భారతంలో రాయబారాలు-తిక్కయజ్వ నిర్వహణ శిల్పం 125
18. బోయ జంగయ్య జీవితం - సాహిత్యం 132




Scanned with OKEN Scanner